చదువు

ఈనాడు హైదరాబాద్ 10
మంగళవారం మే 8, 2018 ■ e-mail: edc@eenadu.in

జేఈఈ మెయిన్ ఫలితాలు వెలువడ్డాయి. దాదాపుగా రెండు లక్షల ముప్ఫైవేల మంది అర్హత పొందారు. వీరిలో అడ్వాన్స్‌డ్‌కు సన్నద్ధమయ్యే వారు కొందరైతే.. మెయిన్ ర్యాంకుతో వివిధ కళాశాలల్లో చేరడానికి ప్రణాళికలు వేసుకుంటున్నవారు మరికొందరు. బీఆర్క్ కలగా ఉన్నవారి దారీ సరే! మరి అర్హత పొంది.. పేరుకు ర్యాంకు ఉన్నప్పటికీ ఎన్ఐటీల్లో సీటు దక్కించుకోలేని వారు ఏం చేయాలి? వారికి ఎక్కడ సీటు అవకాశాలుంటాయి?

అక్కడ రాకపోయినా ఇక్కడ సీటు సిద్ధం!

జేఈఈ మెయిన్ పేపర్-2 ఫలితాలు ఈ నెలాఖర్లో వచ్చే అవకాశముంది. దీని ద్వారా బీఆర్క్‌లో ప్రవేశానికి అర్హత లభిస్తుంది. ఈ ఏడాది 11,35,004 మంది జేఈఈ మెయిన్ పరీక్ష రాస్తే వీరిలో 2,31,024 మంది విద్యార్థులు (అన్ని కేటగిరీలు కలిపి) జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు క్వాలిఫై అయ్యారు. వీరిలోనే ఎక్కువ శాతం మంది విద్యార్థులు ఎన్ఐటీల్లో చేరే అవకాశముంది. వీరిలో 10,000 మంది ఐఐటీలకు వెళితే మిగిలినవారిలో దాదాపు 20,000 వరకూ ఎన్ఐటీల్లో చేరతారు.

పి.వి.ఆర్.కె. మూర్తి
చైర్మన్, శ్రీ గాయత్రి విద్యాసంస్థలు

ఇక్కడ క్వాలిఫై అవడం అంటే ఆ విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష రాయడానికి అర్హత సాధించడం. జేఈఈ మెయిన్‌లో ర్యాంకు పొందినవారు వివిధ ఇతర విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం పొందడానికి అవకాశముంది.

పొరుగు రాష్ట్రాల్లో...

తెలుగు విద్యార్థులు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రల్లో ఇంజినీరింగ్ చేయడానికి ఎక్కువగా వెళుతున్నారు. కాబట్టి అక్కడ జేఈఈ మెయిన్ ర్యాంకుకి ప్రాధాన్యమిచ్చే కళాశాలలను తెలుసుకోవడం అవసరం.

- తమిళనాడు నుంచి శస్త్ర, పీఎస్‌జీ కోయంబత్తూరు, ఎస్ఎస్ఎన్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్- కాలేవాక్కం, సత్యభామ, శివనాడార్ యూనివర్సిటీ ఉన్నాయి. వీటిల్లో కొన్ని సీట్లను జేఈఈ మెయిన్ ర్యాంకు ఆధారంగా నింపుతున్నారు. కాబట్టి ఈ కళాశాలలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
- కర్ణాటకలో బెంగళూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ- బెంగళూరు, కేఎల్ఈ బెల్గాం, కేఎల్ఈ హుబ్లి, ప్రెసిడెన్సీ యూనివర్సిటీ- బెంగళూరు, బళ్లారి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ- బళ్లారి, బసవేశ్వర్ ఇంజినీరింగ్ కాలేజ్-బాగల్‌కోట, బీఎల్‌డీఈఏస్- బీజాపుర్, రాజరాజేశ్వరి ఇంజినీరింగ్ కాలేజ్- బెంగళూరు. వీటన్నింటినీ విద్యార్థి పరిగణనలోకి తీసుకోవచ్చు.
- మహారాష్ట్రలోనూ డా.డీవై పాటిల్- పుణె, భారతీ విద్యాపీఠ్ లాంటి ప్రముఖ కళాశాలల్లోనూ జేఈఈ మెయిన్ ర్యాంకుకు ప్రాధాన్యమిస్తున్నారు.
- ఒడిషాలోని భువనేశ్వర్‌లో ఉన్న ప్రముఖ కళాశాలకూ ప్రాధాన్యమివ్వవచ్చు. దీనిలో విద్యార్థి చూసుకోవాల్సింది ఎన్ఏఏసీ ఏ ప్లస్ అక్రిడిటేషన్, ఫీజు వివరాలు. వాటి మీద అవగాహన ఏర్పరచుకుని విడివిడిగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది.

తెలుగు రాష్ట్రాల్లో....

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల్లో ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో బి కేటగిరీ సీట్లు సాధించడానికి జేఈఈ మెయిన్ ర్యాంకు చాలా ఉపయోగపడుతుంది. వాటిలో సీట్ల కేటాయింపునకు ప్రాతిపదిక మొదట జేఈఈ మెయిన్ ర్యాంకు. తర్వాతే ఎంసెట్ ర్యాంకును చూస్తారు.

ఉదాహరణకు- ఒక విద్యార్థికి 4,00,000 జేఈఈ మెయిన్ ర్యాంకు వచ్చిందనుకుందాం. వేరొక విద్యార్థికి ఎంసెట్‌లో 40,000 ర్యాంకు. ఈ ఇద్దరూ ఒక ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలో కేటగిరీ-బి సీట్లకు పోటీ పడ్డారు. జేఈఈ మెయిన్ ర్యాంకు 10 రెట్లు ఎక్కువ అయినప్పటికీ సీటును ఎంసెట్ ర్యాంకరుకు కాకుండా జేఈఈ మెయిన్ ర్యాంకున్న విద్యార్థికే కేటాయిస్తారు. ఇదీ ఆ ర్యాంకు ప్రాధాన్యం! ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో బి కేటగిరీ సీట్లకు ఫీజు నిర్ధారణ అయింది. ఇష్టమున్న ప్రైవేటు కళాశాలల్లో కోరిన బ్రాంచిలో చేరడానికి జేఈఈ మెయిన్ ర్యాంకు అదెంత ఎక్కువ అయినప్పటికీ ఎంతో ఉపయోగపడుతుంది.

స్వయం ప్రతిపత్తిగల విశ్వవిద్యాలయాలు.. గీతం, కేఎల్ఈ, విజ్ఞాన్‌లో జేఈఈ మెయిన్ ర్యాంకు ఆధారంగా కూడా సీటు కేటాయిస్తారు. కోరిన బ్రాంచి కావాలనుకుంటే జేఈఈ మెయిన్ ర్యాంకు బాగా ఉపయోగపడుతుంది. ఇదే కాకుండా అన్ని ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల్లోనూ జేఈఈ మెయిన్ ర్యాంకు వల్ల సీటు పొందే అవకాశముంది.

ఏ ఎన్ఐటీ.. ఎంత ర్యాంకింగ్ ?

సీటు సాధించగల విద్యార్థులు ఏ ఎన్ఐటీలో చేరితే బాగుంటుందనే అంశానికి ప్రాధాన్యమిస్తున్నారు. 2018లో ఎంహెచ్ఆర్‌డీ ఇచ్చిన ర్యాంకింగ్‌ను బట్టి ఎన్ఐటీలను ఎంపిక చేసుకోవడం సమంజసం. ఈ ఏడాది ర్యాంకింగ్ వరుస క్రమం కింది విధంగా ఉంది.

సంస్థ	ర్యాంకు
ఎన్ఐటీ- తిరుచిరాపల్లి, తమిళనాడు	11
ఎన్ఐటీ- రవుర్కెలా, ఒడిషా	15
ఎన్ఐటీ- సూరత్‌కల్, కర్ణాటక	21
ఎన్ఐటీ- వరంగల్, తెలంగాణ	25
విశ్వేశ్వరయ్య ఎన్ఐటీ- మహారాష్ట్ర (నాగ్‌పుర్)	31
ఎన్ఐటీ- కురుక్షేత్ర, హరియాణ	43
ఎన్ఐటీ దుర్గాపుర్ పశ్చిమ్ బంగ	47
మోతీలాల్ నెహ్రూ ఎన్ఐటీ- యూపీ	48
ఎన్ఐటీ- కాలికట్, కేరళ	50
ఎన్ఐటీ సిల్చార్, అసోం	57
సర్దార్ వల్లభాయ్ ఎన్ఐటీ- గుజరాత్	61
ఎన్ఐటీ హిమాచల్ ప్రదేశ్	64

ఈ సంస్థల్లో సీటు సాధించాలంటే అఖిల భారత స్థాయిలో 10,000 ర్యాంకు సాధిస్తే సరిపోతుంది. అంటే జేఈఈ మెయిన్‌లో 360 మార్కులకు 170 కుపైగా మార్కులు సాధించినవారికి ఇక్కడ సీటు లభించే అవకాశముంది.

మిగిలినవారిలో తొలి ఎంపిక ఐఐఐటీ- హైదరాబాద్ అవుతోంది. దీనిలో సీట్లు సుమారు 260. ఈ సీట్లలో 210 జేఈఈ మెయిన్ ద్వారా, 35 సీట్లను డీఏఎస్ఏ (డైరెక్ట్ అడ్మిషన్స్ ఫర్ స్టూడెంట్స్ అబ్రాడ్) ద్వారా, ఎన్‌టీఎస్ఈ, కేవీపీవై సాధించిన విద్యార్థులకు, ఒలింపియాడ్ (ఐఓఐ, మేథమేటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, ఆస్ట్రానమీ, ఐఓఎల్, పీఎల్ఓ) సాధించినవారికి మిగతా సీట్లు కేటాయిస్తున్నారు. డీఏఎస్ఏ ద్వారా తీసుకునే విద్యార్థులకు వారి శాట్-1, శాట్-2 స్కోర్ల ఆధారంగా అడ్మిషన్లు ఇస్తున్నారు. అయితే వారు శాట్‌లో మేథమేటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీలు తప్పనిసరిగా రాయాలి. 2400 మార్కులకుగానూ 1440కుపైగా వచ్చిన విద్యార్థులు దాదాపుగా సీటు సాధిస్తున్నారు. అలాగే ఎన్‌సీఏ (స్పెషల్ ఛానెల్ ఆఫ్ అడ్మిషన్) ద్వారా బీటెక్‌లో 20 సీట్లు ఐఐఐటీ- హైదరాబాద్‌లో తీసుకుంటున్నారు.

జేఈఈ మెయిన్ ద్వారా ఎన్ఐటీల్లోని సీట్లలో 50 శాతం సొంత రాష్ట్ర విద్యార్థులతోనూ, మిగిలిన 50 శాతం ఇతర రాష్ట్ర విద్యార్థులతోనూ నింపుతారు. ఐఐఐటీల్లో ఎలాంటి రిజర్వేషన్ ప్రక్రియ లేకుండా సీట్ల భర్తీ జరుగుతుంది. సీఎఫ్ఐ (సెంట్రల్లీ ఫండెడ్ ఇన్‌స్టిట్యూట్స్)ల్లోని సీట్లు జేఈఈ మెయిన్ ర్యాంకు ద్వారానే భర్తీ అవుతాయి.

గత ఏడాది వివిధ ఎన్ఐటీల్లో సీట్లు తెచ్చుకున్న మొదటి, చివరి ర్యాంకుల వివరాలను www.eenadupratibha.net లో చూడవచ్చు.

జేఈఈ మెయిన్ స్కోరుతో వీటిలో ప్రవేశాలు

స్వయం ప్రతిపత్తి గల కొన్ని విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్ కళాశాలలు ఈ జేఈఈ మెయిన్ ర్యాంకు ఆధారంగా సీట్లు కేటాయిస్తున్నాయి. కాబట్టి విద్యార్థి ఎన్ఐటీ లేదా ఐఐఐటీల్లో సీటు రాకపోతే ఈ ర్యాంకు ఉపయోగపడదని అనుకోవాల్సిన అవసరం లేదు. ఈ ర్యాంకు ద్వారా కొన్ని ప్రైవేటు కళాశాలల్లో సీట్ల కేటాయింపు జరుగుతుంది. **జేఈఈ మెయిన్ స్కోరు ఆధారంగా ప్రవేశాలు జరిపే ప్రముఖ కళాశాలలు:**

బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మెస్రా ■ కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్, గుంటూరు ■ పీఎస్‌జీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ, కోయంబత్తూరు ■ శస్త్ర యూనివర్సిటీ, తంజావూరు ■ ఎస్ఎస్ఎన్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, కాలేవాక్కం ■ థాపర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, పటియాల ■ అమిటీ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్, నోయిడా ■ ఆర్మీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, పుణె ■ బన్నారీ అమ్మన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఈరోడ్ ■ బసవేశ్వర్ ఇంజినీరింగ్ కాలేజ్, బగల్‌కోట్ ■ భారతీ విద్యాపీఠ్ డీమ్డ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, పుణె ■ బీఎస్ అబ్దుర్ రెహమాన్ యూనివర్సిటీ, చెన్నై ■ సీవీ రామన్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, భువనేశ్వర్ ■ ధీరూభాయ్ అంబానీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ, గాంధీనగర్ ■ ఫాదర్ సి రోడ్రిగ్జ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, నవీ ముంబయి ■ ఫాదర్ కొన్సికివో రోడ్రిగ్జ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, ముంబయి ■ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఫర్ టెక్నలాజికల్ అడ్వాన్స్‌మెంట్, భువనేశ్వర్ ■ జీహెచ్ రాయ్‌సోనీ అకాడమీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, నాగ్‌పుర్ ■ జీహెచ్ రాయ్‌సోనీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, నాగ్‌పుర్ ■ గీతం యూనివర్సిటీ, విశాఖపట్నం ■ గ్రాఫిక్ ఎరా యూనివర్సిటీ, డెహ్రాడూన్ ■ హెరిటేజ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కోల్‌కతా ■ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్, కోల్‌కతా ■ జేపీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, నోయిడా ■ జేపీ యూనివర్సిటీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, సోలన్ ■ ఎల్ఎన్ఎం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, జయపుర ■ మహారాష్ట్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, పుణె ■ ఎంఐటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, పుణె ■ ముకేష్ పాటిల్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ అండ్ ఇంజినీరింగ్, ముంబయి ■ నరుల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అగర్‌పరా ■ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, బెరహంపూర్ ■ నిర్మా యూనివర్సిటీ, అహ్మదాబాద్ ■ ప్రవర రూరల్ ఇంజినీరింగ్ కాలేజ్, లోని ■ సత్యభామ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, చెన్నై ■ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్, యూనివర్సిటీ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ స్టడీస్, డెహ్రాడూన్ ■ శివ్ నాడర్ యూనివర్సిటీ, దాద్రి ■ శ్రీ గోవిందరామ్ సెక్‌సారియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, ఇండోర్ ■ శ్రీ రామ్‌దేవ్ బాబా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్, నాగ్‌పుర్ ■ సోనా కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ, సేలం ■ విజ్ఞాన్స్ ఫౌండేషన్ ఫర్ సైన్స్ టెక్నాలజీ అండ్ రిసెర్చ్, గుంటూరు ■ విశ్వకర్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, పుణె ■ అకాడమీ ఆఫ్ టెక్నాలజీ, హుగ్లి ■ బెంగళూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బెంగళూరు ■ బిలాయ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, దుర్గ్ ■ బీఎల్‌డీఈఏస్ వీసీ డాక్టర్ పీజీ హలకట్టి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, బీజాపుర్ ■ సీజీసీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, లాండ్రన్ క్యాంపస్, మొహాలీ ■ చండీగఢ్ యూనివర్సిటీ, చండీగఢ్ ■ చిట్కారా యూనివర్సిటీ, హిమాచల్ ప్రదేశ్ ■ చిట్కారా యూనివర్సిటీ, పటియాల

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

కెన్ ఫిన్ హోమ్స్‌లో 125 ఖాళీలు

సంస్థ: కెనరా బ్యాంకు ప్రాయోజిత హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ అయిన కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్. **పోస్టు:** జూనియర్ ఆఫీసర్ **ఖాళీలు:** 125 (ఆంధ్రప్రదేశ్-10, తెలంగాణ-11) **అర్హత:** డిగ్రీ, కంప్యూటర్ పరిజ్ఞానం. **వయసు:** 21-30 ఏళ్ల మధ్య ఉండాలి. **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేది:** 15.05.2018 http://www.canfinhomes.com/

ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో 79 సివిల్ పోస్టులు

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వెస్టర్న్ ఎయిర్ కమాండ్ పరిధిలోని వివిధ యూనిట్లలో గ్రూప్ 'సి' సివిల్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది. **పోస్టులు:** ఎంటీఎస్, మెస్ స్టాఫ్ తదితర గ్రూప్ సి పోస్టులు.

ఖాళీలు: 79 **అర్హత:** పదోతరగతి, ఇంటర్, ఐటీఐ, ఇంజినీరింగ్ డిప్లొమా, సంబంధిత ట్రేడ్లలో అనుభవం.

వయసు: 18-25 ఏళ్ల మధ్య ఉండాలి. **ఎంపిక:** రాతపరీక్ష, ట్రేడ్ టెస్ట్ ద్వారా. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్

చివరి తేది: ఎంప్లాయిమెంట్ న్యూస్ (5-11 మే 2018)లో ఈ ప్రకటన వెలువడిన తేదీ నుంచి 30 రోజుల్లోపు.

డీఏఈ-డీసీఎస్ఈఎంలో 36 ఖాళీలు

సంస్థ: డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ (డీఏఈ)కి చెందిన డైరెక్టరేట్ ఆఫ్ కన్‌స్ట్రక్షన్, సర్వీసెస్ అండ్ ఎస్టేట్ మేనేజ్‌మెంట్ (డీసీఎస్ఈఎం), ముంబయి. **పోస్టులు:** సైంటిఫిక్ అసిస్టెంట్, టెక్నీషియన్ తదితరాలు.

ఖాళీలు: 36 **అర్హత:** పదోతరగతి, ఇంటర్, ఐటీఐ, ఇంజినీరింగ్ డిప్లొమా, డిగ్రీ, టైపింగ్ నైపుణ్యాలు, డ్రైవింగ్ లైసెన్స్. **ఎంపిక:** రాతపరీక్ష/ స్కిల్ టెస్ట్/ ట్రేడ్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేది:** 04.06.2018 **వెబ్‌సైట్:** http://dcsem.gov.in/

ప్రవేశాలు

ఆర్‌జీఐపీటీ, అమేథి

సంస్థ: రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం టెక్నాలజీ, అమేథి (ఉత్తర్‌ప్రదేశ్). **కోర్సులు:** 1) ఎంటెక్ (40 సీట్లు)

2) డాక్టరల్ ప్రోగ్రాములు **అర్హత:** సంబంధిత బ్రాంచులు/ సబ్జెక్టుల్లో బీఈ/ బీటెక్, ఎంఈ/ ఎంటెక్, మాస్టర్ డిగ్రీతోపాటు గేట్/ నెట్ స్కోరు. **ఎంపిక:** రాతపరీక్ష, ప్రెజెంటేషన్, వైవా వాస్ ద్వారా.

దరఖాస్తు: ఆన్‌లైన్/ ఆఫ్‌లైన్ **చివరి తేది:** 12.06.2018

వెబ్‌సైట్: http://rgipt.ac.in/M.Tech.html
http://rgipt.ac.in/PhD.html

వాక్ ఇన్ ఇంటర్వ్యూ

ఐకార్-ఐఏఆర్ఐ

సంస్థ: ఐకార్-ఇండియన్ అగ్రికల్చరల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఏఆర్ఐ).

పోస్టు: యంగ్ ప్రొఫెషనల్ **ఖాళీలు:** 18

అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ, బీటెక్, బీఎస్సీ, ఎంఎస్సీ, ఎంటెక్, ఎంసీఏ. **వయసు:** 21-45 ఏళ్ల మధ్య ఉండాలి.

ఇంటర్వ్యూ తేది: 22.05.2018. **వేదిక:** ఐకార్-ఐఏఆర్ఐ, న్యూదిల్లీ. **వెబ్‌సైట్:** http://iari.res.in/

పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం www.eenadupratibha.net చూడవచ్చు.

నైపర్‌లో నెగ్గేదెలా?

ప్రతిష్ఠాత్మకమైన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (నైపర్)ల్లో పీజీ, పీహెచ్‌డీ ప్రవేశాలకు సంబంధించిన నైపర్-జేఈఈ పరీక్ష వచ్చే నెలలో జరగబోతోంది. ఆన్‌లైన్ దరఖాస్తులకు గడువు మే 15. అర్హత సాధించినవారు నైపర్‌లలో రెండేళ్ల ఫార్మసీ పీజీ కోర్సులు, పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లలో చేరవచ్చు. ఈ ఆన్‌లైన్ పరీక్ష సన్నద్ధత వివరాలను తెలుసుకుందామా!

మనదేశంలోని ఏడు నైపర్లు ఫార్మసీలో రెండేళ్ల పీజీ కోర్సులు, ఐదేళ్ల పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లను అందిస్తున్నాయి.

ఎంఎస్ (ఫార్మసీ): మెడిసినల్ కెమిస్ట్రీ, నేచురల్ ప్రొడక్ట్స్, ట్రెడిషనల్ మెడిసిన్, ఫార్మాస్యూటికల్ అనాలిసిస్, ఫార్మకాలజీ అండ్ టాక్సికాలజీ, రెగ్యులేటరీ టాక్సికాలజీ, ఫార్మాస్యూటిక్స్, బయోటెక్నాలజీ, ఫార్మకో ఇన్ఫర్మాటిక్స్, మెడికల్ డివైజెస్

ఎం.వి.రావు
CSIR-IICT

ఎం.ఫార్మసీ: ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ (ఫార్ములేషన్స్), ఫార్మసీ ప్రాక్టీస్, క్లినికల్ రిసెర్చ్

ఎంటెక్ (ఫార్మసీ): ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ (ప్రాసెస్ కెమిస్ట్రీ), ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ (బయోటెక్నాలజీ)

ఎంబీఏ (ఫార్మా): ఫార్మాస్యూటికల్ మేనేజ్‌మెంట్

పీహెచ్‌డీ ప్రోగ్రాం: మెడిసినల్ కెమిస్ట్రీ, నేచురల్ ప్రొడక్ట్స్, ఫార్మకో ఇన్ఫర్మాటిక్స్, ఫార్మసీ ప్రాక్టీస్, ఫార్మాస్యూటికల్ అనాలిసిస్, ఫార్మకాలజీ అండ్ టాక్సికాలజీ, బయోటెక్నాలజీ, ఫార్మాస్యూటిక్స్

ఉపకార వేతనం

నైపర్ ప్రవేశం పొందిన ప్రతి విద్యార్థికీ నెలకు రూ. 12,400 చొప్పున స్కాలర్‌షిప్ (ఎంబీఏ (ఫార్మా) ప్రభుత్వ/ ప్రైవేటు స్పాన్సర్డ్ విద్యార్థులకు తప్ప) లభిస్తుంది. పీహెచ్‌డీ విద్యార్థులకు మొదటి రెండేళ్ల నెలకు రూ.25000 ఫెలోషిప్, తరువాత మూడేళ్ల నెలకు రూ.28000 ఫెలోషిప్ లభిస్తుంది. ఎంబీఏ ఫార్మాలో ఎంపిక చేసిన ముగ్గురు విద్యార్థులకు నైపర్ నెలకు రూ. 12,400 ఉపకారవేతనం అందిస్తుంది.

25 కేంద్రాల్లో...

నైపర్ జేఈఈ 2018 కంప్యూటర్ ఆధారిత ఆన్‌లైన్ పరీక్ష జూన్ 10న దేశవ్యాప్తంగా 25 కేంద్రాల్లో దీన్ని నిర్వహించనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్, విజయవాడల్లో పరీక్ష కేంద్రాలున్నాయి. పీహెచ్‌డీ కోర్సు పరీక్ష హైదరాబాద్‌లోనే నిర్వహిస్తారు.

పీజీ కోర్సులన్నింటికీ కలిపి ఎంబీఏ ఫార్మాస్యూటికల్ మేనేజ్‌మెంట్‌తోసహా ఒకే పరీక్ష ఉంటుంది. ప్రశ్నపత్రం 200 ప్రశ్నలతో ఉంటుంది. పూర్తిగా ఆబ్జెక్టివ్ పద్ధతిలో ఉండే పరీక్ష వ్యవధి రెండు గంటలు. ప్రశ్నలు బీఫార్మసీ, ఎంఎస్సీ స్థాయిలో ఉంటాయి. కొన్ని ప్రశ్నలు జనరల్ ఆప్టిట్యూడ్‌కు సంబంధించినవి ఉంటాయి.

పీహెచ్‌డీ ప్రవేశపరీక్ష కూడా ఆబ్జెక్టివ్ పద్ధతిలోనే ఉంటుంది. 170 ప్రశ్నలుంటాయి. మార్కులు 85. కెమికల్, బయోలాజికల్, ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విభాగాల్లో ప్రశ్నలుంటాయి. ప్రశ్నలు పీజీ స్థాయిలో ఉంటాయి.

వ్యవధి- రెండు గంటలు. ప్రతి విభాగంలో జనరల్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, జనరల్ ఆప్టిట్యూడ్‌కు సంబంధించిన కొన్ని ప్రశ్నలు ఉంటాయి.

కోర్ సబ్జెక్టులే ముఖ్యం

నైపర్ జేఈఈలో రాణించాలంటే కోర్ సబ్జెక్టుల్లో మంచి అవగాహన, పట్టు అవసరం. విద్యార్థులు ముఖ్యంగా కెమిస్ట్రీ, మెడిసినల్ కెమిస్ట్రీ, ఫార్మ కాలజీ, ఫార్మాస్యూటికల్ అనాలిసిస్, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, నేచురల్ ప్రొడక్ట్స్ విభాగాలపై ఎక్కువ దృష్టి పెట్టాలి. ప్రశ్నలకు ఆలోచించి సమాధానాలను ఎంచుకోవాలి. రుణాత్మక మార్కులు (0.25) ఉంటాయి. కాబట్టి సరైన సమాధానం తెలిసిన ప్రశ్నలకు మాత్రమే జవాబులు ఎన్నుకునేలా నియంత్రణ అవసరం.

కెమిస్ట్రీ, మెడిసినల్ కెమిస్ట్రీకి సంబంధించి డ్రగ్ డిస్కవరీకి చెందిన అంశాలు, స్టీరియో కెమిస్ట్రీ అండ్ డ్రగ్ యాక్షన్, ఎంజైమ్ కైనటిక్స్ డ్రగ్ యాక్షన్ అండ్ మెటబాలిజం, కెమిస్ట్రీ ఆఫ్ ఏడీఎంఈ ఆఫ్ డ్రగ్స్, నేమ్డ్ రియాక్షన్స్ మొదలైన అంశాలు, ఫార్మాస్యూటికల్ అనాలిసిస్‌లో స్పెక్ట్రల్ అనాలిసిస్, సెపరేషన్ విధానాలు, ఫార్మకాలజీలో డ్రగ్ రిసెప్టర్స్ వాటి మెకానిజం ఆఫ్ యాక్షన్, స్ట్రక్చర్ యాక్టివిటీ సంబంధాలు, ఫార్మో జెనిసిస్, ప్రీ క్లినికల్ అండ్ క్లినికల్ ట్రయల్స్‌పై అవగాహన, బయోటెక్నాలజీ, బయోకెమిస్ట్రీ విభాగాల్లో ముఖ్యంగా ఎంజైమ్స్, వాటి విధులు, మందుల తయారీలో వాటి పాత్ర, ప్రొటీన్స్, ఆర్ఎన్ఏ, డీఎన్ఏ టెక్నాలజీలపై అవగాహన ఉండాలి.

ముఖ్య తేదీలు

ఆన్‌లైన్ ద్వారా హాల్ టికెట్లు: జూన్ 1, 2018

జేఈఈ ఆన్‌లైన్ పరీక్ష: జూన్ 10, 2018 **ఫలితాలు:** జూన్ 18, 2018

www.niperahm.ac.in

నైపర్-మొహాలీ, హైదరాబాద్‌ల్లో ఉన్న ఎంబీఏ ఫార్మాస్యూటికల్ మేనేజ్‌మెంట్ కోర్సులో ప్రవేశానికి జేఈఈ మార్కుల తోపాటు మలి దశలో గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూలు కూడా నిర్వహిస్తారు. వీటికి 15% వెయిటేజీ మార్కులుంటాయి.